
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 45 | మంగళవారం 31 మార్చి 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తా


- 'ప్రజాదర్బార్'లో నారా లోకేశ్
- మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి పోటెత్తిన అర్జీదారులు
- వైద్య సహాయం నుంచి భూసమస్యల వరకు వినతుల వెల్లువ
- మసీదు నిర్మాణం, పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని కోరిన ప్రజలు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ చేపట్టిన 'ప్రజా దర్బార్' నిర్విరామంగా కొనసాగుతోంది. ప్రజల కష్టాలను నేరుగా విని, వాటికి అక్కడికక్కడే పరిష్కారం చూపేందుకు ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో 86వ రోజు ప్రజా దర్బార్‌ను నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన సామాన్య ప్రజలు, రైతులు, టీడీపీ కార్యకర్తలను ఆయన ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను ఓపికగా విని, అర్జీలను స్వీకరించి అభయం ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, అత్యవసర వైద్యం అవసరమైన వారు మంత్రి లోకేశ్ వద్దకు వచ్చి తమ గోడు వెళ్లబోసుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన ఎ.అరవింద్ అనే యువకుడు - మిగతా3లో

# అమరావతిపై కేంద్రం చట్టం

- దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం
- టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- అమరావతిపై కేంద్రం చట్టం చేస్తోందని దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశం
- గత పాలకులు మూడు ముక్కలాట ఆడి రాజధాని లేకుండా చేశారు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

అమరావతిని రాజధానిగా కేంద్రం చట్టం చేస్తోందని, దీన్ని సగర్వంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు శ్రేణులకు సూచించారు. గత పాలకులు 3 రాజధానులతో మూడు ముక్కలాట ఆడి రాజధాని లేకుండా చేసారని, పెట్టుబడులు పెట్టేవారు కూడా వెనుకంజ వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు రాజధానికి చట్టంతో మంచి అవకాశం కదురుతుందని వెల్లడించారు. 2019లో మనం మళ్లీ గెలిచి ఉంటే ఆదర్శ నగరంగా అమరావతి నిర్మాణం అయ్యేదని వివరించారు. టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్‌లు, గ్రామస్థాయి కార్యకర్తలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాజధానిపై వైఎస్సార్సీపీ చేస్తోన్న అనవసర విమర్శలను తిప్పికొట్టాలని నీచులు నేర చరిత్ర ఉన్నవాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు తెలిపారు. - మిగతా3లో



# బంగాల్‌లో రాజకీయ వారసులదే హవా

- టికెట్ల కేటాయింపులో వారికే పెద్దపీట
- అన్ని పార్టీలదీ అదే బాట
- టికెట్ల కేటాయింపులో రాజకీయ వారసులకే పెద్దపీట
- వామపక్షాలు, బీజేపీ సహా అన్ని పార్టీలదీ అదే బాట
- బంగాల్‌లోనూ మారిపోయిన రాజకీయ ముఖచిత్రం
- ఒకప్పుడు విద్యార్థి, కార్మిక, ప్రజా ఉద్యమాల నుంచి నేతల ఎదుగుదల



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఏపీ రాష్ట్ర గవర్నర్

**అంకుశం న్యూస్ తిరుమల మార్చి 31**

తిరుమల వెంకటేశ్వర స్వామిని శ్రీవారిని మంగళవారం ఏపీ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్‌ను టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ సాదరంగా అహ్వానించగా, అర్చక బృందం ఇస్తికఫాల్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ఎస్.అబ్దుల్ నజీర్ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. గవర్నర్ తో పాటు రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు కుటుంబం స్వామివారిని దర్శించుకున్నారుఈ సందర్భంగా ఈవో, అదనపు ఈవోలు తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, విజివో రామ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు





# స్వర్ణరథంపై శ్రీ భూ సమేత శ్రీ మలయప్పస్వామి కటాక్షం

**అంకుశం న్యూస్ తిరుమల మార్చి 31**

తిరుమల శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాల్లో భాగంగా రెండవరోజైన మంగళవారం ఉదయం శ్రీ మలయప్పస్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా తిరుమాడ వీధుల్లో స్వర్ణరథంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఇందులో భాగంగా ఉదయం 8 నుండి 10 గంటల నడుమ అత్యంత వైభవంగా సాగిన స్వర్ణరథోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని గోవిందనామాలు జపిస్తూ రథాన్ని లాగారు. స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల– లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలూ, భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# బంగారు కుటుంబాలే... రేపటి మార్గదర్శకులు కావాలి






పీ4 వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకాంక్ష

మార్గదర్శులను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే సునీత

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 3** నేడు బంగారు కుటుంబాలుగా ఉన్నవారే రేపు మార్గదర్శకులుగా మరికొన్ని కుటుంబాలను దత్తత తీసుకొనే స్థాయికి రావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకాంక్షించారు. రాప్తాడు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన పీ4 వార్షికోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం కి ఏడాది పూర్తయిన సందర్భంగా మార్గదర్శకులు బంగారు కుటుంబాలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వారితో పరస్పరం చర్చించుకునే విధంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మార్గదర్శకులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఘనంగా సత్కారం చేశారు. వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి అందరికీ వివరించారు. పీ4 మార్గదర్శి పాటిబండ్ల ప్రభాకర్ ఆత్మకూరు మండలం సనప గ్రామానికి చెందిన భవాని ప్రసాద్ అనే విద్యార్థికి లాప్ టాప్ ను ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమం ప్రారంభించినప్పుడు.. తమకు కూడా పూర్తిస్థాయిలో అర్థం కాలేదన్నారు. కానీ ఆయన ఒక మంచి సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమంతో ఏడాదిలో ఎన్నో మంచి ఫలితాలు చూపించారన్నారు. సుమారుగా 10 లక్షల మందికి పైగా కుటుంబాలు దీని ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. పీ4 కార్యక్రమం అంటే పేద కుటుంబాలకు డబ్బులు ఇవ్వడం కాదని.. ఆ కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థానానికి తీసుకురావడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. పిల్లలకి అవసరమైన చదువులు, వారి కుటుంబ స్థితిగతులు మార్చడం, ఉద్యోగాలు వచ్చేలా సహకరించడం, వ్యవసాయంలో సహకారం అందించడం ఇలాంటి అనేక కార్యక్రమాలు చేయవచ్చన్నారు. నేడు బంగారు కుటుంబాలుగా ఉన్నవారు భవిష్యత్తులో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని.. వారు కూడా మార్గదర్శకులు కావాలని ఆమె ఆకాంక్షించారు. రాప్తాడు నియోజకవర్గంలో మరికొంతమంది ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అదే విధంగా తాము సాయం చేసేటప్పుడు కొంతమంది ముందుకు వస్తున్నారని... వీరంతా పీ4 కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. తోపుడు బండ్లు పెట్టుకొని వ్యాపారం చేసుకునే మహిళలకు మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ నాయుడు సాయం చేసేందుకు ముందుకు వచ్చారని అభినందించారు. పీ4 కార్యక్రమం అన్నది ఇప్పటికిప్పుడు ఏదో మార్పు చూపించే కార్యక్రమం కాదని.. 2047సం కి పేదరికం లేకుండా చేయాలన్న లక్ష్యంతో సాగుతున్న యజ్ఞం అని ఎమ్మెల్యే సునీత అన్నారు....

**చనిపోయిన టిడిపి కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సాయం**

ఒక కార్యకర్త మరణిస్తే ఆ కుటుంబానికి అండగా నిలుస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇటీవల ప్రమాదాల్లో చనిపోయిన టిడిపి కార్యకర్తల కుటుంబాలకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత 15లక్షల రూపాయలకు సంబంధించిన బీమా పత్రాలను అందజేశారు. చెన్నేకొత్తపల్లి మండలం గంగినేపల్లి తండాకు చెందిన కృష్ణనాయక్ గత ఏడాది ఏప్రిల్ నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అనంతపురం రూరల్ మండలం కందుకూరు కు చెందిన గోగుల నారాయణస్వామి రాప్తాడు మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదానికి గురై మరణించాడు. రాప్తాడు మండలం బండమీద పల్లికి చెందిన మాధవయ్య గత ఏడాది మార్చిలో రోడ్డు ప్రమాదంలో మరణించారు. ముగ్గురికి టిడిపి సభ్యత్వాలు ఉండటంతో ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు ప్రకారం 15లక్షల ప్రమాద బీమా మంజూరైంది. పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన ఈ బీమా పత్రాలను రాప్తాడులో ఎమ్మెల్యే పరిటాల సునీత బాధిత కుటుంబ సభ్యులకి అందజేశారు. దేశంలో ఒక కార్యకర్త చనిపోతే ఆ కుటుంబానికి అండగా నిలుస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవవల్లే ఇలాంటి సాయం టిడిపి కార్యకర్తల కుటుంబాలకు జరుగుతోందని అన్నారు.

# ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తా

-మొదటిపేజీ తరువాయి

మంత్రిని కలిశాడు. తన తండ్రి తీవ్రమైన బ్రెయిన్ సంబంధిత వ్యాధితో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారని తెలిపాడు. వైద్యానికి భారీగా ఖర్చవుతోందని ఆవేదన వ్యక్తం చేశాడు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సాయం అందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు.

**మౌలిక సదుపాయాల కల్పనపై వినతులు**

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై పలువురు అర్జీలు సమర్పించారు. వైద్యం, ప్రార్థనా మందిరాల నిర్మాణానికి సాయం కోరారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం ఆర్.చంద్రంపాలెం గ్రామానికి చెందిన డి.తేజ మంత్రిని కలిశారు. తమ గ్రామంలో వైద్య సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే అక్కడ ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్?సీ) నెలకొల్పాలని కోరారు. అలాగే, అనకాపల్లి జిల్లా మాడుగుల గ్రామానికి చెందిన జామియా మసీదు కమిటీ సభ్యులు లోకేశ్?ను కలిశారు. తమ గ్రామంలోని మసీదు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని వివరించారు. నూతన మసీదు నిర్మాణానికి ప్రభుత్వం తరఫున తగిన ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

**రెవెన్యూ సమస్యల పరిష్కారానికి**

భూముల ఆన్‌లైన్ నమోదు సమస్యలు, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరగలేక విసిగిపోయిన సామాన్యులు కూడా ప్రజాదర్బార్‌కు వచ్చారు. ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం, కె.బిట్రగుంట గ్రామానికి చెందిన మన్నేపల్లి రజని మంత్రికి తన సమస్యను విన్నవించారు. తనకు వారసత్వంగా 0.36 ఎకరాల వ్యవసాయ భూమి సంక్రమించిందని తెలిపారు. అయితే ఆ భూమిని రెవెన్యూ రికార్డుల్లో, ఆన్‌లైన్‌లో నమోదు



చేయడంలో జాప్యం జరుగుతోందని వాపోయారు. వెంటనే అధికారులను ఆదేశించి తగిన న్యాయం చేయాలని కోరారు.

**సైకిల్ యాత్ర చేసిన యువకుడికి సత్కారం**

ఈ ప్రజాదర్బార్‌లో ఒక ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. సామాజిక అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు బోయ మంజునాథ్ అనే యువకుడు సాహసోపేత యాత్ర చేపట్టాడు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నుంచి రాజధాని అమరావతి వరకు ఏకంగా 713 కిలోమీటర్ల మేర సైకిల్ తొక్కుకుంటూ వచ్చాడు. ఈ సందర్భంగా మంజునాథ్ మంత్రి లోకేశ్‌ను కలిశారు. యువకుడి పట్టుదలను చూసి లోకేశ్ ఆశ్చర్యపోయారు. దారి పొడవునా ఎదురైన సైకిల్ యాత్ర విశేషాలను, ప్రజల స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఎండలను సైతం లెక్కచేయకుండా యాత్ర చేసిన మంజునాథ్‌ను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. భవిష్యత్తులో అతనికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.


**అందరికీ అభయం**

ప్రజాదర్బార్‌లో ప్రజలు అందించిన ప్రతి అర్జీని మంత్రి లోకేశ్ స్వయంగా పరిశీలించారు. ఏ ఒక్క వినతిపత్రం బుట్టదాఖలు కాకుండా చూడాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు. ఆయా వినతులను సంబంధిత శాఖలకు పంపి, చట్టపరిధిలో సాధ్యమైన ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని బాధితులకు స్పష్టమైన హామీ ఇచ్చారు.

# 'గతంలో ఐటీ ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్

-మొదటిపేజీ తరువాయి

అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేసిందన్నారు. గతంలో ఐటీని, ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీని ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్?గా వినియోగించుకుంటున్నామని గుర్తు చేశారు. అమరావతి క్వాంటం వ్యాలీ దేశ భవిష్యత్తు, దేశ ప్రగతి ప్రేరకమని తేల్చిచెప్పారు. గ్రీన్, క్లీన్ ఎనర్జీ దిశగానూ ఆంధ్రప్రదేశ్ ముందుకు వెళ్తోందని, ఇది గేమ్ చేంజర్?గా మారుతుందన్నారు. మైక్రో గ్రిడ్స్ ద్వారా విద్యుత్ రంగంలోనూ పెద్ద ఎత్తున వ్యయం తగ్గించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. డేటా సెంటర్లకు కూడా గ్రీన్ ఎనర్జీనే సరఫరా చేస్తాం. స్పేస్ టెక్నాలజీ, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్ జోన్స్ ఏర్పాటు చేస్తున్నామని చంద్రబాబు వివరించారు. అవేర్ ద్వారా రియల్ టైమ్ డేటాను సేకరించటం, రియల్ టైమ్ లో నిర్ణయాలు జరగాలని స్పష్టం చేశారు. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమిస్ట్ లాంటి సేవలు పౌరులకు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ అనేది ఎప్పుడూ సఫలీకృతం అవుతుందని తెలిపారు. ఐటీ ద్వారా ఇప్పుడు సంపద సృష్టి జరుగుతోందని చంద్రబాబు చెప్పారు. నాలెడ్జి ఎకానమీ, సేవల రంగం పెరగటం ద్వారా దేశానికి ప్రయోజనం కలుగుతోందన్నారు. రాజధాని అమరావతిలో 8 టవర్లను నిర్మించి క్వాంటం టెక్నాలజీని ప్రోత్సహిస్తామని సీఎం వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్ హార్డ్ వేర్?ను దిగుమతి కాదు ఇక్కడే తయారు చేసుకోవాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దేశీయంగా క్వాంటం కంప్యూటర్?ను రెండేళ్ల కాలవ్యవధిలో తయారు చేసుకోవాలని భావిస్తున్నట్లు




స్పష్టం చేశారు. అవసరమైన క్వాంటం పరికరాలు, టెక్నాలజీ, క్రయోజనిక్స్, అల్గారిథమ్స్ ఇలా మనమే తయారు చేసుకుందామని పిలుపునిచ్చారు. క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీతో అమరావతి ఇక భవిష్యత్ నగరం-అత్యుత్తమ లివబుల్ సిటీగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక అమరావతి అన్ స్టాపబుల్-అమెరికన్ సిలికాన్ వ్యాలీతో పోలిస్తే క్వాంటం వ్యాలీకి చాలా వేగం ఎక్కువని ఉద్ఘాటించారు. టెక్నాలజీని, భాగస్వామ్యాలను అందించాలని నేషనల్ క్వాంటం మిషన్ ను కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జేబీవీ రెడ్డి, స్టేట్ క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్, ఐబీఎం డైరెక్టర్ అమిత్ సింఘీ, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సీడాక్, సీడాట్, డీఆర్డీఓ, బార్క్ సంస్థల ప్రతినిధులు, క్వాంటం కంప్యూటర్ పరికరాల తయారీ కంపెనీలు, క్రయోజనిక్స్, ఫోటోనిక్స్, పవర్ ఎలక్ట్రానిక్స్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.

**5 గ్లోబల్ క్వాంటం హబ్స్‌లో ఒకటిగా ఏపీ**

త్వరలో సిద్ధం కానున్న అమరావతి క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్ పరికరాల తయారీ, ఇతర హార్డ్ వేర్, అల్గారిథమ్స్ సహా వివిధ అంశాలపై రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్?లో చర్చించారు. 2030 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 5 గ్లోబల్ క్వాంటం హబ్స్?లో ఒకటిగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపట్టాలని రౌండ్ టేబుల్?లో నిర్ణయించింది. అమరావతి క్వాంటం వ్యాలీలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు హార్డ్?వేర్? ఎకోసిస్టం ఏర్పాటుకు కార్యాచరణ ఏర్పాటు చేసింది. బయోఫౌండ్రీ సహా వివిధ స్టార్టప్ ల సహకారంతో డిజైన్లు, ఆవిష్కరణలు, పరిశోధన చేపట్టాలని నిర్ణయించింది.

**దేశంలో తొలి క్వాంటం కంప్యూటింగ్ పాలసీ**

మేడ్ ఇన్ అమరావతి విధానంతో క్వాంటం కంప్యూటర్ పరికరాల ఉత్పత్తికి విస్తృత ప్రయత్నాలు చేయాలని ఆలోచిస్తున్నారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటింగ్ పాలసీ కలిగిన రాష్ట్రంగా ఏపీ ఇప్పటికే క్వాంటం టెక్నాలజీ ప్రయాణాన్ని ప్రారంభించిందని స్పష్టం చేశారు. మేధా టవర్స్?లో ఇప్పటికే తాత్కాలికంగా క్వాంటం కంప్యూటింగ్ మిషన్ కార్యాలయాన్ని ప్రారంభించినట్టు అధికారులు వివరించారు.

## అమరావతిపై కేంద్రం చట్టం

-మొదటిపేజీ తరువాయి

అమరావతికి రైతులు ఇచ్చిన భూములతోనే రాజధానిని నిర్మిస్తున్నామని వెల్లడించారు. అలానే రాష్ట్రంలో పొలిటికల్ ఎంపవర్?మెంట్ తీసుకొస్తామని, సమర్థవంతమైన నాయకత్వాన్ని రాష్ట్రానికి అందిస్తామని స్పష్టం చేశారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవుల కేటాయించి నాయకత్వాన్ని పెంచుతామని వెల్లడించారు. రేపటి నుంచి మగ్గాలున్న చేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గాలున్న చేనేతలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలుకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.

**త్వరలోనే కడప స్టీల్‌ప్లాంట్ పనులు:**

80 వేల మంది ప్రజలు టిడ్కో ఇళ్ల కోసం అడ్వాన్స్‌గా డబ్బులు చెల్లించారని కానీ గత ప్రభుత్వం నిర్మించకుండా విస్మరించిందని సీఎం మండిపడ్డారు. కానీ వారికి అడ్వాన్స్ సొమ్ము రూ.174 కోట్లు తిరిగి చెల్లిస్తున్నట్లు ప్రకటించారు. కార్యకర్తల పట్ల సత్ప్రవర్తనతో ప్రజాప్రతినిధులు మెలగాలని, వారిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకోవాలని సూచించారు. విశాఖ స్టీల్?ప్లాంట్‌ను నష్టాల నుంచి గట్టెక్కిస్తున్నామని వివరించారు. నక్కపల్లిలో ఆర్సెలార్ మిత్తల్ స్టీల్?ప్లాంట్ ఏడాదికి 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పాటు అవుతోందని వివరించారు. ఇప్పటికే క్లస్టర్ స్థాయి వరకూ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని త్వరలో జోనల్ స్థాయిలోనూ నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. నాడు పట్టిసీమను వ్యతిరేకించారని కానీ నేడు పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీరు అందించి మిగులు నీళ్లను సీమకు అందిస్తున్నామని సీఎం గుర్తు చేసారు. దేశంలోకెల్లా రాయలసీమ నుంచే ఎక్కువ హార్టికల్చర్ ఉత్పత్తులు పండుతున్నాయని పూర్వోదయ పథకం ద్వారా సీమ దశ మారుతుందని వెల్లడించారు. అలానే తుంగభద్ర గేట్ల మరమ్మతులు చేస్తున్నామని, శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పూల్ పూడ్చే పనులు చేపట్టామని తెలిపారు. సీమను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చేందుకు అనేక ప్రాజెక్టులు తీసుకొచ్చామని సీఎం వెల్లడించారు. ఇంకా త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తామని సీఎం ప్రకటించారు. రాయలసీమ ఎత్తిపోతలపై వైఎస్సార్సీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ చేస్తోన్న తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ ఖండించాలని సూచించారు. రాయలసీమకు మన ప్రభుత్వం చేస్తోన్న మంచి కార్యక్రమాలతో వైఎస్సార్సీపీ ఆటలు సాగవనే తప్పుడు ప్రచారం చేస్తూ నీతి మాలిన చర్యలకు పాల్పతున్నారని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు.

## మెరుగైన ప్రజారోగ్యం కోసం గ్రామసభలు, క్యాంపులు

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే చిత్తూరు జిల్లా, కుప్పం, నారావారిపల్లెలో సమర్థవంతంగా అమలు అవుతోన్న ఈ ప్రాజెక్టును జూలై కల్లా రాష్ట్రమంతటా అమలయ్యేలా చూడాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వచ్చే ఏడాదిలోగా రాష్ట్రంలో 56.40 లక్షల మందికి వైద్య పరీక్షలు జరపాలనే లక్ష్యాన్ని అధికారులకు సీఎం నిర్దేశించారు. వైద్య పరీక్షల ఫలితాలను వాట్సప్ ద్వారా నేరుగా 48 గంటల్లో వారికి అందించాలని చెప్పారు. అయితే ఇందుకోసం 904 మొబైల్ మెడికల్ యూన్సిట్ అవసరం కానున్నాయని రూ.162 కోట్లు వ్యయం అవుతుందని అధికారులు వివరించగా అందుకు సీఎం అంగీకారం తెలిపారు.

రాష్ట్రంలో ఇప్పటివరకు 3.14 లక్షల మంది సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ డేటాబేస్‌లో నమోదు చేసుకున్నారని అధికారులు సీఎంకి వివరించారు. వ్యక్తిగత హెల్త్ రికార్డ్ ఎప్పటికప్పుడు అప్?డేట్? అయ్యేలా చూడాలని సీఎం అన్నారు. భవిష్యత్‌లో వైద్య ఖర్చులు తగ్గేలా సేవలు అందించగలగాలని, ప్రివెంటివ్ హెల్త్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. యోగా, న్యూట్రిషన్, మెడిటేషన్, ప్రాణాయామం వంటివి తప్పనిసరిగా అనుసరించడం వల్ల చాలా వరకు ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. సంజీవని ప్రాజెక్టు అమలవుతున్న చిత్తూరు జిల్లాలో ప్రజారోగ్యం ఏమేరకు మెరుగయ్యిందో పరిశీలించాలని అధికారులకు సీఎం సూచించారు.

**వైద్యారోగ్య శాఖలో ఎక్కడా ఖాళీలు ఉండకూడదు**

మాతృత్వ, శక్తి, నైపుణ్యం, క్షేమ, సంజీవని ఈ 5 పిల్లర్లతో త్వరలో 'ఏపీ హెల్త్ మేనేజ్‌మెంట్ పాలసీ' తీసుకురావాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. త్వరలో ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలుపైనా సమీక్షించారు. యూనివర్సల్ హెల్త్ పాలసీలో భాగస్వామి అయ్యేందుకు పలు బీమా సంస్థలు ముందుకు వస్తున్నట్టు అధికారులు తెలిపారు. పీపీపీ విధానంలో చేపట్టదలచిన మెడికల్ కాలేజీల నిర్మాణంపై చర్చించారు.

వైద్యారోగ్య శాఖలో ఎక్కడా ఖాళీలు ఉండకూడదని, రేషనలైజేషన్ ద్వారా ఖాళీలు ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఫార్మసీ నెట్వర్క్, ల్యాబొరేటరీ ఇంట్రిగ్రేషన్ జరగాలని అనారోగ్య సమస్యలు, అత్యవసర వైద్య పరిస్థితులు, వైద్య బృందం సూచనల మేరకు మాత్రమే గర్భిణులకు ఇకపై సిజేరియన్లు చేయాలని మిగిలిన సమయంలో నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. 20 శాతానికి మించి సిజేరియన్లు జరిగితే ఆడిటింగ్ చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.

## వైఎస్ ఫ్యామిలీలో కలహాల కాపురం

కడప

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం వైఎస్సార్ కుటుంబ అంతర్గత కలహాలు పెను దుమారం రేపుతున్నాయి. ఒకప్పుడు అభేద్యమైన కోటలా కనిపించిన ఈ కుటుంబంలో ఆస్తి పంపకాలు, వ్యక్తిగత విభేదాలు వీధిన పడటం చర్చనీయాంశంగా మారింది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైఎస్ షర్మిల మధ్య సాగుతున్న ఈ పోరు కేవలం కుటుంబ వ్యవహారంగా మిగిలిపోకుండా రాజకీయ రంగు పులుముకోవడం వల్ల అనేక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రాజకీయాల్లో అత్యున్నత పదవుల్లో ఉన్న నాయకులకు కుటుంబ సభ్యుల మద్దతు ఎంతో కీలకం. జగన్ తన సోదరి షర్మిల లేవనెత్తుతున్న ఆస్తి వాటాల అంశాన్ని ప్రతిపక్షాల కుట్రగా భావించడం, చంద్రబాబు నాయుడు ట్రాప్‌లో ఆమె పడ్డారని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆరోపించడం గమనార్హం. వ్యక్తిగత సమస్యలను రాజకీయ కోణంలో ఎదుర్కోవడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉంది. తమిళనాడులో కరుణానిధి వారసుల మధ్య జరిగిన ఘర్షణలు, ఉత్తరప్రదేశ్‌లో ములాయం సింగ్ యాదవ్ కుటుంబ సభ్యుల మధ్య తలెత్తిన విభేదాలు ఆయా పార్టీల ప్రతిష్టను భారీగా దెబ్బతీశాయి. ఇప్పుడు ఏపీలో కూడా జగన్ తన తల్లి విజయమ్మ, సోదరి షర్మిలపై పార్టీ నేతలతో విమర్శలు చేయించడం సొంత కేడర్‌ను సైతం విస్మయానికి గురిచేస్తోంది. రక్తసంబంధీకులపై ఇలాంటి ఆరోపణలు చేయడం వల్ల ప్రజల్లో జగన్ పట్ల ఒక రకమైన ప్రతికూల భావన ఏర్పడే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.అమ్మ, చెల్లి ఇద్దరూ ప్రత్యర్థుల చేతిలో పావులుగా మారారనే ప్రచారం సామాన్య ఓటర్లలో ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవచ్చు. తన సొంత కుటుంబ సభ్యులనే ఒప్పించలేని, మెప్పించలేని నాయకత్వం రాష్ట్ర ప్రజల సమస్యలను ఎలా పరిష్కరిస్తుందనే ప్రశ్నలు తలెత్తుతాయి. షర్మిల ఒక జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షురాలిగా రాజకీయ విమర్శలు చేస్తున్నప్పుడు వాటిని రాజకీయంగానే తిప్పికొట్టాలి. అలా కాకుండా ఆస్తుల గొడవను తెరపైకి తెచ్చి ఆమెను వ్యక్తిగతంగా దూషించడం వల్ల వైఎస్సార్‌సీపీ ఇమేజ్ డ్యామేజ్ అవుతోంది తప్ప ప్రత్యర్థులకు ఆయుధాలు ఇచ్చినట్లు అవుతోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. కుటుంబ సమస్యలను నాలుగు గోడల మధ్య పరిష్కరించుకోకపోవడం వల్ల రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ఒకప్పుడు జగన్ వెనుక కొండంత అండగా నిలిచిన విజయమ్మ, షర్మిల నేడు ఆయనకు దూరంగా జరగడం అనేది భావోద్వేగపూరితమైన ఆంధ్ర ఓటర్ల మనోభావాలను దెబ్బతీస్తుంది. రాజకీయాల్లో ప్రత్యర్థులతో మైండ్ గేమ్స్ ఆడటం సహజం కానీ, అది కన్నతల్లి, కన్నచెల్లితో సాగితే ప్రజల నుంచి వచ్చే స్పందన మరోలా ఉంటుంది. ఈ వివాదం ఎంత కాలం సాగితే అంతగా వైఎస్సార్ వారసత్వంపై ప్రజలకున్న నమ్మకం సడలిపోయే ప్రమాదం పొంచి ఉంది. వ్యక్తిగత ఆస్తుల వివాదాలు రాజకీయాల్లోకి చొచ్చుకురావడం వల్ల ప్రతిపక్ష పార్టీగా ఎలా పని చేస్తున్నారు అనే దానికన్నా.. ఈ వివాదమే హైలెట్ అవుతుంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు గానీ, సంబంధిత రాజకీయ పార్టీకి గానీ అంత మంచిది కాదు. జగన్ ఈ అంశాన్ని కేవలం ఒక రాజకీయ నాయకుడిలా కాకుండా ఒక అన్నగా కుటుంబ పరిధిలోనే ముగించుకుంటేనే ఆయన వ్యక్తిగత ఇమేజ్‌కు మేలు జరుగుతుంది. లేకపోతే ఈ అంతర్గత కలహాలే భవిష్యత్తులో వైఎస్సార్‌సీపీకి తీరని నష్టం చేకూర్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

## రైతులకు సంగండైయిరీ తరుపున
# పశుగ్రాస అభివృద్ధి పథకం కింద చెక్కులు పంపిణీ

- పాడి రైతులకు చేయూతనిస్తున్న సంగండైయిరీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట పరిధిలోని ఆర్ బి పట్నం,ఆర్ బికొత్తూరు, కట్టమూరు, ఇల్లపల్లి , సిహెచ్ రాయవరం గ్రామాలకు చెందిన 12 మంది రైతులకుసంగం పశుగ్రాస అభివృద్ధి పథకం కింద సుమారు 1,27,500 చప్పున ప్రోత్సాహక చెక్కులను జోనల్ మేనేజర్ డాక్టర్ వై సాగర్ చేతులు మీదుగా ప్రగతి రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సగం డెయిరి పాడి రైతుల భాగస్వామ్యంతో పాడి రైతు అభివృద్ధి కోసం పాడి రైతుల చే నిర్వహించబడే డైయిరీ అని, పాలు పోస్తున్న పాడి రైతులను ఉద్దేశించి సంగం డెయిరి రైతుల అభ్యున్నతికి చైర్మన్ గారైన శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో అనేక పాడి రైతుల సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ధూళిపాళ్ల నరేంద్ర సారధ్యంలో సంగం డెయిరి అభివృద్ధి దిశగా పయనిస్తూ 2000 కోట్ల టర్నోవర్ లక్ష్యంతో ముందుకు సాగుతుందని తూర్పుగోదావరి జిల్లాలో సుమారుగా రోజుకి 50 వేల లీటర్ల పాలు సేకరిస్తూ పాడి రైతుల అభివృద్ధి కి కృషి చేస్తున్నారు. డైరీ కి





పాలుసరఫరా చేస్తున్న రైతుల పక్షాన నిలబడి పనిచేస్తుందని తెలియజేశారు. పాడి రైతుల అభ్యున్నతి ఆర్థిక ప్రగతికి పాడి పరిశ్రమ అభివృద్ధికి సంగం డయిరి నిరంతరం కృషి చేస్తుందని వివరిస్తూ, పాడి పశువులకు నాణ్యమైన దానాలు, మినరల్ మిక్చర్, దోమతెరలు, పశుగ్రాస విత్తనాలను ,డివార్మింగ్, మందులు మొదలైన సదుపాయాలు రైతులకు సబ్సిడీతో డెయిరీ అందిస్తుందని వివరించారు. పాడి పశువులకు, పాడి రైతులకు కూడా బీమా సదుపాయాన్ని 1/3 వంతు సబ్సిడీతో అమలు చేస్తున్నామని పాడి రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు.పశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సంచార పశు వైద్యశాలను నిర్వహించుటకు నూతనంగా ఒక డాక్టరు ఏప్రియల్ ఒకటో తారీకు నుంచి అందుబాటులో ఉంటారని రైతులకు తెలియజేశారు. అలాగే ~× వర్కర్స్ కృత్రిమ వీర్య దాన కాంపౌండర్స్ ని బిఎమ్ సి నుంచి ఐదుగురుకి ట్రైనింగ్ ఇచ్చి నియమిస్తున్నట్లు తెలియజేశారు. వీరందరూ రైతుల సేవకు అందుబాటులో ఉంటారని వారి సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట బిఎంసి ఇంచార్జ్ ఎం.సూర్యనారాయణనాయుడు ,ఫీల్డ్ సూపర్‌వైజర్లు జి మధు, పి అమ్మి రాజు పాడి రైతులు పాల్గొన్నారు. అంతే కాకుండా ఏప్రియల్ నెలనుండి పాల ధరను 81 నుండి 83 రూపాయలు పెంచినందుకు చైర్మన్ శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కి రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జర్నలిస్టులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి







- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..
- : మెగా ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించి.. బీపీ చెకప్ చేయించుకున్న జిల్లా కలెక్టర్..లి
- : మెగా ఉచిత వైద్య శిబిరంను విజయవంతం చేసిన మీడియా మిత్రులు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు : ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్యలి

**అంకుశం న్యూస్ అనంతపురం, మార్చి 31 :** అక్రిడిటేషన్ పొందిన మీడియా ప్రతినిధులకు నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. అనంతపురం కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం ఉదయం 07:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ వారి సహకారంతో.. జిల్లా సమాచార మరియు పౌరసంబంధాల శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మెగా ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించి.. జిల్లా కలెక్టర్ బీపీ చెకప్ చేయించుకున్నారు. ఏర్పాట్ల గురించి ఆరా తీశారు.

- ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంచడం చాలా అవసరమని, ఈ క్రమంలోనే ప్రెస్ మరియు మీడియా మిత్రుల కోసం ప్రత్యేకంగా ఈ ఆరోగ్య తనిఖీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో రెవెన్యూ శాఖ సిబ్బంది కోసం కూడా ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రభుత్వ సిబ్బందితో పాటు సమాజంలోని వివిధ వృత్తుల వారికి, జర్నలిస్టులకు వారి ఆరోగ్యంపై, ముఖ్యంగా ప్రివెంటివ్ హెల్త్ కేర్ (ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలు)పై అవగాహన కల్పించడం చేయాలన్నారు. మీడియా మిత్రులకు ఆరోగ్యంపై సరైన అవగాహన ఉంటే, అది సమాజంలో పెద్ద ఎత్తున అవగాహన పెంచడానికి దోహదపడుతుందన్నారు. గత రెండు మూడేళ్లుగా అందుబాటులోకి వచ్చిన డిజిటల్ హెల్త్ మరియు అభా (ఆభా) ఐడి వంటి నూతన సాంకేతికతలను ప్రజల్లోకి తీసుకెళ్లడం చేయాలన్నారు. ఉదయం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు ఆయనతోపాటు జర్నలిస్ట్ యూనియన్ నాయకులు రామాంజనేయులు ఆజాద్ అనిల్ కుమార్ రెడ్డి భోగేశ్వర్ రెడ్డి బాలు వెంకట్ పెద్ద ఎత్తున వర్కింగ్ జర్నలిస్టులు ఆరోగ్యపరీక్షలు చేయించుకున్నారు

- ఈ సందర్భంగా ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య మాట్లాడుతూ మెగా ఉచిత వైద్య శిబిరంను విజయవంతం చేసిన మీడియా మిత్రులు, వారి కుటుంబ సభ్యులకు, జర్నలిస్టు సంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు ప్రత్యేక తోడ్పాటు అందించిన డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ డా.గంగాధర్ రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ మల్లీశ్వరి, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ప్రైవేట్



ఆస్పత్రుల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు

- ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ డా.గంగాధర్ రెడ్డి, జిజిహెచ్ సూపరింటెండెంట్ మల్లీశ్వరి, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఐ.అండ్.పీఆర్ ఏపిఆర్ఓ ఫక్రుద్దీన్, ఐ.అండ్.పీఆర్ పీఆర్ఓ వి.సూర్యనారాయణరెడ్డి, కలెక్టరేట్ కార్యాలయం అధికారులు మూర్తి, పురుషోత్తం, జూనియర్ అసిస్టెంట్ రామప్ప, ఐ.అండ్.పీఆర్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ప్రభావతి, జూనియర్ అసిస్టెంట్ చాంద్ బాష, టైపిస్టులు దామోదర్ రెడ్డి, దుర్గా సువాసిని, టెక్నీషియన్ కమల్ భాష, డ్రైవర్లు భాస్కర్, ఖాసీం, కార్యాలయం సిబ్బంది రాజారావు, అమ్మని, తాజుద్దీన్, నజీర్, శైలజ, గంగ, దివాకర్, ఆయా ఆస్పత్రుల స్పెషలిస్ట్ డాక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్లు, సిబ్బంది, కలెక్టరేట్, జిల్లా సమాచార మరియు పౌరసంబంధాల శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శబలా భోజనాల సంబరాలు

- ఏప్రిల్ 1 నుండి 5 తేది వరకూ నిర్వహించె శబల భోజనాలనం జయప్రదం చేయండి





**అంకుశం న్యూస్ విశాఖపట్నం మార్చి 31 :** శబల భోజనాలను జయప్రదం చేయండి అని మిల్లెట్స్ రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం విశాఖపట్నం లోని సింహాచలం కొత్త గోశాల వద్ద శబల భోజనాల పండుగ గురించి సేవ్ సంస్థ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవ్ సంస్థ ఆధ్వర్యంలో ఐదు రోజులు పాటు ఉచితంగా నిర్వహించె శబల భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవ్ సంస్థ కో ఆర్డినేటర్ సురేంద్రనాద్ మాట్లాడుతూ ఈ శబల భోజనాలు పండుగను జయప్రదం చేయాలని కోరారు. వేలాది మంది ఈ భోజనాలు పండుగను, వివిధ ఉత్తరాంధ్ర కళ రూపాలు ప్రదర్శన, సంప్రదాయ చేతి వృత్తుల ప్రదర్శన, చెక్క గానుగ, ఆర్గానిక్ విత్తనాలు, ఉత్పత్తుల స్టాల్స్ వివిధ కార్యక్రమలను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎపి నర్సరీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల చలపతి రావు, తులసి నేచురల్స్ సత్యనారాయణ, ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ప్రంట్ అధ్యక్షులు డా' ఎం.అర్.ఎన్.వర్మ , ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు వర్మ, మేంగొ మేన్ అప్పాజీ, గ్రీన్ క్లైమేట్ టీం కార్యదర్శి జె.వి రత్నం తదితరులు పాల్గొన్నారు.

# అనంత ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీలు

- : 2 గంటలపాటు ఆసుపత్రి మొత్తం కలియతిరిగిన ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్
- ఆసుపత్రిలో అందుతున్న సేవలపై ఎమ్మెల్యే సంతృప్తి





**అంకుశం న్యూస్అనంతపురం, మార్చి 31 :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మరోసారి ఆకస్మిక తనిఖీలు చేశారు. బుధవారం తెల్లవారుజామున 5 గంటలకే ఆయన అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రెండు గంటల పాటు ఆసుపత్రి మొత్తం కలియతిరిగారు. ఎమ్మెల్యే దగ్గుపాటి రాకతో వైద్యులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. ముందుగా ఆయన ఎమర్జెన్సీ వార్డుకు వెళ్లి అక్కడ అందుతున్న సేవలను పరిశీలించారు. రోగులు వారి అటెండర్లతో మాట్లాడారు. వైద్యులు బాగా స్పందించారా..? మీరు వచ్చిన ఎంతసేపటికి అడ్మిట్ చేసుకున్నారు...? వంటి అంశాల గురించి కూలంకశంగా తెలుసుకున్నారు. అనంతరం ఆర్థో, గైనిక్, ఎంఎస్, ఎఫ్.ఎస్ వార్డులను పరిశీలించారు. రోగులు వారి అటెండర్లతో మాట్లాడారు. వైద్యులు స్పందిస్తున్నారా, మందులు సకాలంలో ఇస్తున్నారా, నర్సులు ఇతర సిబ్బంది పనితీరు ఎలా ఉంది వంటి అంశాల గురించి ఆరా తీశారు. రోగులు వారి అటెండర్ల నుంచి ఆసుపత్రిలో అందుతున్న సేవలపై పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తమైంది. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతపురం ప్రభుత్వాసుపత్రి కేవలం 560 పడకలకు మాత్రమే ఉందని..కానీ ఇక్కడ 1200 మందికి పైగా ఇన్ పేషంట్లకు సేవలందిస్తున్నారన్నారు. అలాగే 2000 నుంచి 2500 మంది ఓపి ఉందన్నారు. ఇంత ఒత్తిడి ఉన్నప్పటికీ వైద్యులు ఎక్కడా రాజీ పడకుండా సేవలందిస్తున్నారన్నారు. రోగుల నుంచి ఎక్కడా ఫిర్యాదులు లేవన్నారు. ఏసీలు పనిచేయడం లేదు,కొన్ని మందులు లేవన్న విషయం తమ దృష్టికి వచ్చిందని.. వెంటనే మందులు కొనుగోలు ఇండెంట్ పెట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. ఏసీల మరమ్మతులు కూడా చేయడంతో పాటు కొత్త ఏసీలు కొనుగోలుకు త్వరలోనే టెండర్లు పిలుస్తామని చెప్పారు. ప్రస్తుతం కొన్ని పనులు నిర్మాణ దశలో ఉన్నాయని.. వాటిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ని కోరుతామని దగ్గుపాటి చెప్పారు. మరోవైపు సూపరింటెండెంట్ మల్లీశ్వరి మాట్లాడుతూ ఆసుపత్రిలో తమ పనితీరు ఎలా ఉందని తెలుసుకోవాలంటే ఆకస్మిక తనిఖీ ద్వారానే అది సాధ్యమవుతుందన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఇలా తనిఖీలు చేయడం ద్వారా వాస్తవాలు బయటికి వస్తాయన్నారు. ఇక్కడ అందుతున్న వైద్య సేవలపై రోగులు వారి అటెండర్లు పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారని ఆమె తెలిపారు..

## తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో పాల్గొన్న మంత్రి సుభాష్





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి:** నేడు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో పాల్గొని, రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించడం జరిగింది. వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించాను. ప్రజల ముంగిటకే పాలనను తీసుకువెళ్లి, వారి సమస్యలను పరిష్కరించడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. బాధితుల కళ్లలో ఆనందం చూసే వరకు, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నా శాయశక్తులా కృషి చేస్తానని మంత్రి సుభాష్ అన్నారు.

## అనారోగ్యంతో మరణించిన పేద కుటుంబానికి వైయస్ఆర్‌సీపీ శ్రేణులు రూ. 1.90 లక్షల రూపాయలు మాజీ ఎమ్మెల్యే చేతులు మీదుగా ఆర్థిక సాయం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి:** అనపర్తి మండలం కుతుకులూరు కూటేశ్వరకాలనీకి చెందిన బ్రాహ్మలు మేడవరపు బాబీ ఇటీవల అనారోగ్యంతో మరణించగా అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి బాబీ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. బాబీ భార్య, ముగ్గురు చిన్న పిల్లలు ఉండటంతో, వారి నిరుపేద ఆర్థిక పరిస్థితిని గమనించిన కుతుకులూరు గ్రామ వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు దాతలు మానవత్వంతో స్పందించారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో రూ. 1,90,000 విరాళాన్ని ఈ సందర్భంగా అందజేశారు. పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ, ఆ మొత్తంలో రూ. 1,80,000లను ముగ్గురు పిల్లల పేరు మీద ఒక్కొక్కరికి రూ. 60,000 చొప్పున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. మిగిలిన రూ. 10,000 నగదును తక్షణ ఖర్చుల నిమిత్తం సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఒక పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి గొప్ప మనసుతో ముందుకు వచ్చిన దాతలను, పార్టీ శ్రేణులను ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీశైలం మల్లన్న సేవలో ఎమ్మెల్యే పరిటాల సునీత

- కుటుంబ సభ్యులతో కలసి శ్రీ భ్రమరాంబికాదేవి, మల్లికార్జున స్వామి వారి దర్శనం
- అర్చనలు అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత
- స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్ష





**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 31:** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత శ్రీశైల మల్లికార్జున స్వామి సేవలో గడిపారు. మంగళవారం తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీశైల క్షేత్రాన్ని దర్శించుకున్నారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. మొదట ఆమె మల్లికార్జున స్వామి వారి హారతి, అభిషేక సేవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత స్వామివారిని స్పర్శ దర్శనం చేసుకున్నారు. అనంతరం శ్రీ భ్రమరాంబిక అమ్మవారికి కుంకుమార్చన, ఇతర పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అర్చకులు ఎమ్మెల్యే సునీతకు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీశైల మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. మల్లికార్జున స్వామి భ్రమరాంబికాదేవి అమ్మవారి ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడుపుతారని అన్నారు. ఆలయంలో భక్తులకు అందుతున్న సౌకర్యాలు కూడా చాలా బాగున్నాయని ఎమ్మెల్యే సునీత అన్నారు..

## ఉజ్జయినిలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు.



ఉజ్జయినిలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు

**అంకుశం న్యూస్ నంద్యాల మార్చి 31:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని క్షిప్రానది ఒడ్డున ఉన్న అత్యంత పురాతనమైన, పవిత్రమైన హిందూ పుణ్యక్షేత్రం ఉజ్జయినిలో మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి లు ప్రత్యేక పూజలు చేశారు. 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన ఉజ్జయిని మహాకాళేశ్వరునికి, మహంకాళి అమ్మవార్లకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు విశేష పూజలు చేశారు. ఇక్కడ ప్రతి 12 ఏళ్లకు కుంభమేళా (సింహస్థ) జరుగుతుందని. ఉజ్జయిని చారిత్రాత్మక కేంద్రం, మోక్షదాయిని నగరమని పిలువబడుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు అన్నారు.

# కాలం చెల్లిన శీతల పానీయాల అమ్మకం పై ఫిర్యాదు-అమృత బేకరీలో తనిఖీ నిర్వహించిన అధికారిని సుప్రియ

– ఏదైనా తేడా అనిపిస్తే వెంటనే ఫిర్యాదు చేయండి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి:** అనపర్తి లో కనీస పరిశుభ్రత,నాణ్యత పాటించకుండా ఇటీవల కాలంలో బేకరీలు,హోటళ్లు, రెస్టారెంట్లు తమకు ఇష్టం వచ్చిన రీతులో నిర్వహించడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారనే విమర్శలు,ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నెల రోజుల ముందే పలు పత్రికల్లో హోటల్, బేకరీల తీరుపై వార్తలు వెలువడటం కూడా జరిగింది.అయినప్పటికీ ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని నేటికీ హోటల్స్, కలర్స్ కలిపిన పానీయాలషాపులు, బేకరీల పనితీరు అదే విధంగా కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఏదైనా సంఘటన బయటపడినప్పుడు మాత్రమే అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లాలోని "అనపర్తి"లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న హోటల్స్, వేరే రాష్ట్రాల నుంచి వచ్చి కలర్స్ కలిపిన పానీయాలుఅమ్మేషాపులు ,రోడ్డు పక్కవ్యాపారాలు చేసేవారు రోడ్డు పక్కల గల అనధికార హోటల్స్ (టిఫిన్ బండ్లు) లో కనీస ఆహార భద్రత పరిమాణాలు పాటించకుండా అమ్మకాలు జరపడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని పలువురు ఆందోళన చెందుతున్నా పట్టించుకొనే నాధుడే లేడు కనీసం ఎప్పుడో ఒకసారి తూతూ మంత్రంగా కాకుండా తరచూ సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు చేపడితే శుభ్రమైన ఆహారం ప్రజలకు అందుతుందని పలువురు అధికారులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.కాగా అనపర్తి అమృత బేకరీలో ఇటీవల కాలం చెల్లిన డ్రింక్స్ అమ్ముతున్నారనే ఆరోపణలు,వార్తలు వెలువడటంతో ఫుడ్ సేఫ్టీ అధికారి సుప్రియ తనిఖీ నిర్వహించారు. అమృత బేకరీలోని ఆహార పదార్థాలు, శీతల పానీయాలు ఫుడ్ సేఫ్టీ అధికారి క్షుణ్ణంగా పరిశీలించారు. లడ్డు నమూనా సేకరించి ల్యాబ్ కు పంపించడం జరిగింది. రిపోర్ట్ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. బేకరీ యజమానికి ఇంప్రూవ్మెంట్ నోటీసు జారీ చేసి అందులో పేర్కొన్న



సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. వినియోగదారులు కూడా ఉత్పత్తులపై ఉన్న తేదీలు పరిశీలించే అలవాటు చేసుకోవాలని, అధికారులు చూసుకుంటారనికాకుండా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అది ప్రజల హక్కు అని అధికారి సుప్రియ అన్నారు. అయితే తనిఖీలో కాలం చెల్లిన శీతల పానీయాలు కనిపించలేదని పేర్కొన్నారు. కాలం చెల్లిన శీతల పానీయాల విక్రయంపై ఫిర్యాదు చేసిన చిన్నారి కృష్ణ సాయి కౌశిక్ ని అధికారి సుప్రియ అభినందించారు.

# కృష్ణా విశ్వవిద్యాలయ మహిళల ఖో-ఖో జట్టు ఎంపిక

– దక్షిణ మండల టోర్నమెంట్‌కు పయనం
– నున్నలోని వికాస్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో శిక్షణా శిబిరం నిర్వహణ

**అంకుశం స్పోర్ట్స్ విజయవాడ మార్చి 31:** ఏప్రిల్ 1 నుండి 4 వరకు జరగనున్న దక్షిణ మండల అంతర్-విశ్వవిద్యాలయ మహిళల ఖో-ఖో టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు, కృష్ణా విశ్వవిద్యాలయ మహిళల ఖో-ఖో జట్టు మంగళవారం కర్ణాటకలోని దావణగెరె విశ్వవిద్యాలయానికి బయలుదేరింది. కఠోర శిక్షణ పొందిన అనంతరం, విజయవాడ నుండి ఈ జట్టు ఎంతో ఆశలతో తమ ప్రయాణాన్ని ప్రారంభించింది. అంతకుముందు, విజయవాడ గ్రామీణ మండలం, నున్నలోని వికాస్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్-కళాశాల మహిళల ఖో-ఖో టోర్నమెంట్ నిర్వహించబడింది; ఇందులో క్రీడాకారిణుల ప్రదర్శన ఆధారంగా జట్టు ఎంపిక జరిగింది. తదనంతరం, ఎంపికైన జట్టు నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు, మార్చి 30 వరకు అదే ప్రాంగణంలో ఒక శిక్షణా శిబిరం



నిర్వహించబడింది. జట్టు బయలుదేరే ముందు, వికాస్ ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ కళాశాల ఛైర్మన్ నరెడ్ల నర్సిరెడ్డి క్రీడాకారిణులకు ట్రాక్‌సూట్‌లను అందజేశారు. జట్టును ఉద్దేశించి మాట్లాడుతూ, వారు తమ పూర్తి సామర్థ్యంతో రాణించాలని, ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో పతకాలు సాధించి కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన ప్రోత్సహించారు. విద్యాబోధనతో పాటు క్రీడలకు కూడా తమ సంస్థ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో వికాస్ బీపీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దాసి సురేష్, జట్టు కోచ్ జి. రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా విశ్వవిద్యాలయ మహిళల ఖో-ఖో జట్టు సభ్యులు: ఝ రమేజున్నిసా, గరికపాటి సారిక, నలబోలు పూజిత, శెట్టి సూర్య కళ (సిద్ధార్థ మహిళా కళాశాల, విజయవాడ); కొండుద్రు సుచిత్ర, మురుద్ది శృతి, మోసం రాణి, పథర్లపల్లి సాహిత్యం (ఎస్ ఆర్ ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విజయవాడ); పటపంచల హారిక, గుత్తి సంధ్యారాణి (డాక్టర్ ఎల్‌హెచ్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం); మెనిగ రాణి, పెమ్మని కావ్య (పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల, విజయవాడ); తిరుమలశెట్టి నాగ చంద్రిక (ఎస్‌పీఎంహెచ్ కళాశాల, మచిలీపట్నం); గణెట్ల మన్మిత (వికాస్ శారీరక విద్యా కళాశాల, నున్న); మరియు సోయం నాగ దుర్గ (విజయా శారీరక విద్యా కళాశాల, నున్న).

# ప్రైమరీ సెక్టార్ పై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమీక్ష..

**అంకుశం న్యూస్అనంతపురం, మార్చి 31 :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ రంగాల అధికారులతో (ప్రైమరీ సెక్టార్) పై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమీక్ష నిర్వహించారు. ముందుగా గత ప్రైమరీ సెక్టార్ సమావేశంలో చర్చించిన అంశాలపై వివిధ శాఖ అధికారులు తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఇందులో వ్యవసాయ శాఖలో ప్రస్తుతం అములు అవుతున్న పథకాల ప్రగతి గురించి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ~ఫ్రాఫీ= (రైతు రిజిస్ట్రేషన్)లో ఇంకా ఎవరైనా రైతులు మిగలి ఉంటే వారిని కూడా నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏపిఎంఐపి ద్వారా ఇప్పటి వరకు మంజూరైన డ్రిప్ పరికరాలను పంపిణీ చేసి వాటిని ఇన్స్టాలేషన్ చేసి క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. డ్రిప్ ద్వారా ఎరువుల నీటిపారుదల (ఫర్టిగేషన్) చేయడం వల్ల రైతులకు ఖర్చు తగ్గించి అధిక దిగుబడులు పొందడానికి అవకాశం వుంది కాబట్టి కెవికె శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని, తద్వారా



పంటల వారిగా రైతులను గుర్తించి వారికి ఈ నీటిపారుదల మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించి క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఏపిఎంఐపి పిడిని ఆదేశించారు.

– సెరికల్చర్ పరిధిలో సాగు చేస్తున్నటువంటి పంటల విస్తీర్ణంలో 6,000 ఎకరాలలో ఏపిసిఎన్ఎఫ్ పద్ధతుల ద్వారా సాగు చేసే విధంగా రైతులలో అవగాహన కల్పించి మంచి దిగుబడి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సెరికల్చర్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో జల సంరక్షణలో భాగంగా డ్వామా పిడి, సూక్ష్మ నీటిపారుదల శాఖ, హెచ్.ఎల్.సి, హెచ్ఎన్ఎస్ఎస్, వ్యవసాయ శాఖ జెడి, జిల్లా ఉద్యాన అధికారి, మరియు ఏపిఎంఐపి పిడి వారు కలిసి జల సంరక్షణ విధివిధానాలపై ప్రణాళికను తయారు చేసుకుని వాటిని క్షేత్రస్థాయి అధికారులకు తెలియజేసి గ్రామస్థాయిలో చర్చలు జరపవలసిందిగా ఆదేశించారు. అలాగే వాటిని వివిధ శాఖల ద్వారా అమలవుతున్నటువంటి పథకాల ద్వారా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేస్తున్న ఆత్మ పిడిని శాలువా కప్పి జిల్లా కలెక్టర్ సన్మానించారు.

– ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, నాబార్డు ఏజీఎం అనురాధ, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, డిసిఓ అరుణ కుమారి, ఆత్మా పీడీ పద్మలత, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి కి గజమాల స్వాగతం !

**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 31:** ధర్మవరం వైసీపీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బడన్న పల్లి నరసింహులు ఎంపికైన సందర్భంగా ధర్మవరంలో మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి కార్యాలయం నందు శ్రీ కేతిరెడ్డి వెంకటరామ రెడ్డి గారిని గజమాలతో సత్కరించడం జరిగినది ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎస్సీ సెల్ అధ్యక్షులు పదవి నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి అలాగే మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏసీ సెల్ కార్యదర్శి చౌడప్ప



మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని రెండవసారిగా సీఎం గా గెలిపించుకుని ధర్మవరం నియోజకవర్గంలో అభివృద్ధి ప్రదాత కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారిని మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా ఎస్సీ విభాగాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ధర్మవరం రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాంగోపాల్ మాజీ కౌన్సిలర్ గజ్జల శివ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు కేసిగాళ్ల రంజిత్ కుమార్ సాకే విజయ్ కుమార్ అజంతా కృష్ణ నారాయణస్వామి రామాంజనేయులు కేసుగాల కృష్ణమూర్తి బుట్ట అంజి రాఘవ భాస్కర్ నాగేంద్ర మళ్లీ నామల రామాంజనేయులు గంటాపురం దాము గరడంపల్లి తేజ రమేష్ సర్పంచ్ రామాంజనేయులు మిద్దిపల్లి ఎస్టీ సెల్ బొమ్మల జేమ్స్ చికిత్సల బాబయ్య తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్ర ప్రదేశ్ హాకీ రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లా క్రీడాకారులు

ఆంధ్రప్రదేశ్ హాకీ ఉపాధ్యక్షులు బి. సూర్యప్రకాష్.

**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 31:** ఏప్రిల్ 1వ తేదీ నుండి 11వ తేదీ వరకు జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచి పట్టణంలో జరుగనున్న 16వ జాతీయస్థాయి సబ్ జూనియర్ బాలికల హాకీ ఛాంపియన్ షిప్ లో పాల్గొనే హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లా ధర్మవరం కు చెందిన వైష్ణవి,నవ్య, శ్రీలేఖ, భవ్య, ఎంపికైనట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ బి.సూర్యప్రకాష్ తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులను హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రటరీ బి. సూర్య ప్రకాష్, హాకీ సత్యసాయి జిల్లా గౌరవ అధ్యక్షులు బండి వేణుగోపాల్, పళ్ళెం వేణుగోపాల్, హాకీ సత్యసాయి జిల్లా ప్రెసిడెంట్ బీ.వీ శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ ఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్, మహమ్మద్, అస్లాం, ఊకా రాఘవేంద్ర, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్, జెన్నే చంద్రశేఖర్, డైరెక్టర్లు మారుతి ప్రసాద్, ఇర్షాద్, అమునొద్దీన్, కిరణ్, సత్యసాయి జిల్లా హాకీ కోచ్ హుస్సేన్ అభినందన శుభాకాంక్షలు తెలియజేసారు.



## TNTUC కార్మిక సంఘ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి వాసంశెట్టి సుభాష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి:** మంగళగిరితెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో TNTUC రాష్ట్ర నాయకులతో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో రాష్ట్రంలోని కార్మికుల పరిస్థితులు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి సుభాష్ దిశానిర్దేశం చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. TNTUC నాయకులు తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను మంత్రికి వివరించగా, వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కార్మిక సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, కార్మికులకు అన్ని విధాలుగా సహాయం అందేలా చర్యలు కొనసాగిస్తామని మంత్రి సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు, బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ బోర్డ్ అడ్వైజర్ కమిటీ బోర్డ్ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు;గూ. మల్లికార్జున రావు, పణి ఈశ్వర్ రావు, శ్యాం, ఆంబూరు సిందూజ, మోకారా ఆది బాబు, నాగభరీ?షణం, ఉమార్ వలి, జయరామిరెడ్డి, ఆకుల సూర్య ప్రకాష్, మహంకాళి నరసింహరాజు, లక్కీశెట్టి కనకరావు పాల్గొన్నారు.



## మోహిని అలంకారంలో పల్లకిపై విహరించిన కోదండరాముడు -- భక్తులకు కనువిందు

**అంకుశం న్యూస్ కడప మార్చి 31:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు మంగళవారం ఉదయం స్వామివారు మోహిని అలంకారంలో పల్లకిపై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఉదయం 8 నుండి 10 గంటల





వరకు ఈ వాహనసేవ భక్తి భావంతో వైభవంగా జరిగింది. భజన బృందాల హారతులు, కోలాటాల మధ్య స్వామివారు నాలుగు మాడవీధుల్లో విహరించారు. భక్తులు అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. మోహిని అవతార వృత్తాంతం భాగవతంలో ఎంతో రమణీయంగా వర్ణించబడింది. సురాసురులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారు. చివరికి అమృతం లభించినప్పుడు దానిని పంచుకునే విషయంలో కలహం చెలరేగుతుంది. ఆ కలహాన్ని నివారించి అసురులను మోహింపజేసి దేవతలకు అమృతాన్ని అందించేందుకు శ్రీహరి మోహిని రూపంలో అవతరించారు. తన భక్తులు కానివారు మాయకు లోనవుతారని, భక్తులు మాత్రం ఆ మాయను సులభంగా అధిగమించగలరని ఈ మోహిని రూపం ద్వారా స్వామివారు సూచిస్తున్నారని పురాణాలు తెలియజేస్తున్నాయి. వాహనసేవ అనంతరం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీటితో సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరాములవారి ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించారు. ఈ రాత్రి 7 గంటల నుండి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా గరుడసేవ జరగనుంది. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## మరో ఉగాది పురస్కారం అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి

**అంకుశం న్యూస్ హైదరాబాదు మార్చి 31:** తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని రవీంద్రభారతి 1 వ అంతస్థులో ఉండే హాలు నందు మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కడప గాండ్ల డా చక్రవర్తి యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ



పరాభవనామ ఉగాది పురస్కారాలు వైభవంగా నిర్వహించారు ఇందులో భాగంగా స్వచ్ఛందంగా మూడు దశాబ్దాల నుండి సేవలు అందిస్తున్నందుకు ఆధ్యాత్మికంగా సామాజికంగా ప్రజలతో కలిసి పని చేస్తున్నందుకు విశ్రాత కలెక్టర్ శ్రీ లక్ష్మీకాంతం, ఎం వి రావ్ ఫౌండేషన్ అధినేత లీలా మోహన్ కృష్ణ, మాజీ కేంద్రమంత్రివర్యులు వేణుగోపాలాచారి , విశ్రాంత జడ్జి మాల్యాద్రి , న్యూ కంబాల శివ లీలారెడ్డి, సురభి శంకర శర్మ అష్టావధాని చేతులమీదుగా ఉగాది జాతీయ సంస్కృతి గౌరవ పురస్కారం 2026 కు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు అందుకున్నారు. పురస్కారం అందించినందుకు సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చక్రవర్తి యాదవ్ కి ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున కృతజ్ఞతలు తెలియజేసిన బి యస్ నారాయణరెడ్డి ఉగాది పురస్కారం అందుకున్నందుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ఉపాధ్యాయులు తాలూకా గిద్దలూరు తాలూకాలోని అభిమానులు ఎన్జీవో సంఘ సభ్యులు అభినందించారు

## బీసీ మహిళలకు ప్రాధాన్యత కల్పించాలి !

– రాష్ట్ర బి సి మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రీ మతి సశీకారపు జయశ్రీ

**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 31:** చట్ట సభల్లో బీసీ మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన అవకాశం కల్పించాలని మంగళవారం తమ కార్యాలయం లో జరిగిన బీసీ సమావేశం లో రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షురాలు శ్రీ మతి సంకారపు జయశ్రీ విజ్ఞప్తి చేసారు. దేశం లో ప్రధాని మోడీ మన రాష్ట్రము లో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని వారికి తమ సంఘం తరుపున ఆమె కృతజ్ఞతలు తెలియజేసారు. జన గణన పేరుతో ఓబీసీ ల మాదిరి



గానే తమ బీసీ కులాలకు కులగణన ముఖ్యం గా మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ధర్మవరం చేనేత బీసీ రంగంలో మహిళలకు అవకాశం కల్పించాలని ఆమె కోరారు. ఈ సమావేశం లో ఇంకా చేనేత రంగం గిర్రాజు రవి, గిర్రాజు శశి, పోలా ప్రభాకర్, రంగా శ్రీ నివాస్, దేవరాజ్, బి సి మల్లన్న, చిన్న లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.